NSE

NSE

ఆలోచించండి

అర్థంచేసుకోండి

పెట్టుబడిపెట్టండి









## మీరు ఇంకా ఏవైనా అడగదలచుకుంటే, ఈ కింద ఇవ్వబడిన మా కార్యాలయాల్లో దేనినైనా సంప్రదించండి:


**ఎన్ఎస్ఇ-కార్పొరేట్ కార్యాలయం**

నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ ఆఫ్ ఇండియా లిమిటెడ్

ఎక్స్ఛేంజ్ ప్లాజా, ప్లాట్ నం. సి/1, జి బ్లాక్, బాంద్రా-కుర్లా కాంప్లెక్స్, బాంద్రా (ఈస్ట్), ముంబయి-400 051.

టెలిఫోన్: (022) 26598100-8114, ఫ్యాక్స్ నం.: (022) 26598120, ఇమెయిల్: cc_nse@nse.co.in

**ఎన్ఎస్ఇ బ్రాంచి కార్యాలయాలు**

**అహమ్మదాబాద్:** 406, సాకార్ 2, ఎల్లీస్ బ్రిడ్జి దగ్గర, అహమ్మదాబాద్-380 006.

టెలిఫోన్ నం.: (079) 26580212/26580213, ఫ్యాక్స్ నం.: (079) 2657 6123

**చెన్నై:** 2వ అంతస్తు, ఇస్పహని సెంటరు, డోర్ నం. 123-124, నుంగంబాక్కం హై రోడ్డు, నుంగంబాక్కం, చెన్నై-600 034, టెలిఫోన్ నం.: (044) 2833 2500/2833 2501, ఫ్యాక్స్ నం.: (044) 2833 2510

**ఢిల్లీ:** 4వ అంతస్తు, జీవన్ విహార్ బిల్డింగ్, పార్లమెంటు స్ట్రీట్, న్యూఢిల్లీ-11001

టెలిఫోన్ నం.: (011) 23344313 నుంచి 23344327 వరకు, ఫ్యాక్స్ నం.: (011) 2336 6658

**హైదరాబాద్:** హౌస్ నం. 3-6-322, మహవీర్ హౌస్, 2వ అంతస్తు, చాంబర్ నం. 203 మరియు 204 బషీర్‌బాగ్, హైదరాబాద్-500029. టెలిఫోన్ నం.: (040) 23227084, (040) 23227085, ఫ్యాక్స్ నం.: (040) 23227086

**కోల్‌కతా:** 1వ అంతస్తు, పార్క్ వ్యూ అపార్టుమెంట్స్, 99, రష్ బెహరీ అవెన్యూ, కోల్‌కతా-700 029.

టెలిఫోన్ నం.: (033) 40400400, ఫ్యాక్స్ నం.: (033) 40400440

NSE




ఆలోచించండి
అర్థంచేసుకోండి
పెట్టుబడిపెట్టండి

## పెట్టుబడిపెట్టే అద్భుతమైన ప్రపంచానికి స్వాగతం

అభినందనలు. ఆర్థిక ప్రణాళిక ప్రపంచానికి మీరు మొట్టమొదటి చర్య తీసుకున్నారు. అంతర్గతంగా అనుసంధానం చేయబడిన కొత్త ప్రపంచం మీ పెట్టుబడి అవసరాలకు సరిపోయేలా అనేక ప్రొడక్ట్‌లను అందిస్తోంది, మీ పొదుపు సొమ్ముపై రాబడులను పెంచుకునేందుకు ఇవి మీకు సహాయపడగలవు.

ఆర్థిక మార్కెట్లలో అగ్రగామిగా, ఎన్ఎస్ఇ సంతోషంగా మీ ప్రయాణంలో మీతో భాగస్వామి అవుతోంది. మీ ప్రయోజనాలను పరిరక్షించడంలో మీకు బాగా ఉపయోగకరంగా ఉండే సమాచారాన్ని ఈ రాబోవు పేజీలు మీకు అందిస్తున్నాయి.

సంతోషంగా పెట్టుబడిపెట్టండి.

NSE

ఆలోచించండి
అర్థంచేసుకోండి
పెట్టుబడిపెట్టండి




# పెట్టుబడిదారుని బాధ్యతలు మరియు హక్కులు

**బాధ్యతలు**

అమలుచేసిన ట్రేడ్‌లను మీకు కేటాయించిన యునిక్ క్లయింట్ కోడ్‌లో (యుసిసి) పొందండి.

రిస్క్ డిస్క్లోజర్ డాక్యుమెంటును మరియు సభ్యునితో అంగీకరించిన స్వచ్ఛంద షరతులను అర్థంచేసుకోండి.

సకాలంలో పరిష్కారం కోసం మార్జిన్‌లు, ఫండ్‌లు మరియు సెక్యూరిటిలు చెల్లించండి.

ట్రేడ్‌ల వివరాలను, ఫండ్‌లు మరియు సెక్యూరిటిల కదలికల కోసం డిపి అకౌంట్‌ని వెరిఫై చేసుకోండి.

**హక్కులు**

యునిక్ క్లయింట్ కోడ్ (యుసిసి), కెవైసి మరియు అమలుచేసిన ఇతర డాక్యుమెంట్ల కాపీని పొందండి.

అమలుచేసిన ట్రేడ్‌లకు కాంట్రాక్టు నోట్ మరియు విధించబడిన చార్జీల వివరాలు పొందండి.

ట్రేడింగ్ సభ్యుడి నుంచి సకాలంలో ఫండ్‌లు, సెక్యూరిటిలు మరియు అకౌంట్ స్టేట్‌మెంట్లు పొందండి.

NSE







## మంచి బ్రోకర్ ఆస్తి వంటి వారు, మార్కెట్ నుంచి ప్రయోజనం పొందడానికి అతను మీకు సహాయపడగలరు.

మీరు బ్రోకర్‌ని ఎంచుకోవడం మీరు జీవిత భాగస్వామిని ఎంచుకోవడం లాంటిది. కొన్ని ఉపయోగకరమైన అంశాలను ఇక్కడ ఇస్తున్నాము:

- లొకేషన్, పెట్టుబడి విలువ, బ్రోకరేజి ఫీజు, మొదలైనటువంటి మీ వ్యక్తిగత అవసరాలను తీర్చే సెబి రిజిస్టర్డు స్టాక్ బ్రోకర్‌ని గుర్తించండి. సర్వీసు చేయడానికి బ్రోకర్‌కి అధీకృతం ఉన్న వివిధ ప్రాడక్ట్‌లు ఏమిటో తెలుసుకోండి.
- ఆర్డర్లు ఎలా పెట్టాలి, మార్జిన్‌ల చెల్లింపు, సెక్యూరిటిల బదిలీ, పే-ఇన్ మరియు పే-అవుట్ మొదలైన విషయాలు తెలుసుకోండి.
- మీ లావాదేవీలు, స్టేట్‌మెంట్లు మొదలైన వాటి ధృవీకరణ మీకు ఎలా అందుతుందో తెలుసుకోండి.
- సర్వీసుచేయబడిన క్లయింట్స్, రెగ్యులేటరి చర్యలపై, ఏవైనా ఉంటే, నేపథ్య సమాచారం తెలుసుకోండి.
- మీరు వాళ్ళకు ఎంత ముఖ్యమైనవాళ్ళో తెలుసుకోండి.

పై అంశాలను పరిగణనలోకి తీసుకొని, మీ అవసరాలకు బాగా సరిపోయే బ్రోకర్‌ని ఎంచుకోండి.

NSE

ఆలోచించండి

అర్థంచేసుకోండి

పెట్టుబడిపెట్టండి




## మీ రక్షణ కోసం ట్రేడ్ వెరిఫికేషన్

మీ సౌఖ్యం మరియు సౌలభ్యం కోసం ట్రేడ్ వెరిఫికేషన్ సదుపాయాన్ని ఎన్ఎస్ఇ ఉచితంగా అందిస్తోంది. మీరు ఈ సమాచారాన్ని ఎస్ఎంఎస్ లేదా ఇమెయిల్ రెండిటి ద్వారా పొందవచ్చు. రిజిస్టర్డు వాడకందారులు ట్రేడింగ్ కార్యకలాపం సారాంశం ఇస్తూ ప్రతి ట్రేడింగ్ రోజు చివరలో ఎస్ఎంఎస్‌ని వాళ్ళ మొబైల్ నంబరుపై పొందుతారు. అంతేకాకుండా, సవివరమైన ట్రేడింగ్ వివరాలత ో రిజిస్టర్డు ఇమెయిల్‌కి ఇమెయిల్ కూడా పంపబడుతుంది.

ఈ సర్వీసు కోసం రిజిస్టరు చేయించుకోవడానికి దయచేసి ఎన్ఎస్ఇ వెబ్‌సైట్ **www.nseindia.com**ని చూడండి.

NSE

ఆలోచించండి
అర్థంచేసుకోండి
పెట్టుబడిపెట్టండి




## ట్రేడింగ్. ముందు మరియు తరువాత

ఏ వర్తకమైనా విజయం సాధించాలంటే, మీరు ట్రేడింగ్ చేసేటప్పుడే కాదు, ప్రతి ట్రేడ్‌ని అమలుచేసే ముందు మరియు అమలుచేసిన తరువాత కూడా జాగ్రత్తగా ఉండాలి.

**ట్రేడింగ్‌కి ముందు** • మీ పెట్టుబడి లక్ష్యాలను మరియు తట్టుకోగల రిస్కును నిర్ణయించుకోండి • మీరు పెట్టుబడిపెట్టాలనుకున్న కంపెనీపై సమాచారాన్ని అధ్యయనం చేయండి. • ఎక్స్ఛేంజ్ వెబ్‌సైట్‌లో లభించే ఈక్విటీ పరిశోధన రిపోర్టులను చదవడం ద్వారా కంపెనీ సమాచారాన్ని చెక్‌చేయండి. • అధిక రాబడులు లభించేలా చేస్తామని వాగ్దానం చేసే ప్రకటనలను లేదా మార్కెట్‌లో వినిపించే వదంతులతో తప్పుదోవపట్టకండి.

**ట్రేడింగ్ తరువాత** • మీ బ్రోకర్ జారీచేసిన కాంట్రాక్టు నోట్ మీకు 24 గంటల లోపల అందేలా చూడాలని గట్టిగా చెప్పండి. • మీ ట్రేడ్‌లను www.nseindia.comలో వెరిఫై చేసుకోండి. • ట్రేడ్ అలర్ట్‌ల కోసం మీ మొబైల్‌ని లేదా ఇమెయిల్‌ని రిజిస్టరు చేసుకోండి • ఎప్పటికప్పుడు స్టేట్‌మెంట్ అకౌంట్‌లను పంపాలని గట్టిగా చెప్పండి. ఒకవేళ ఏవైనా తేడాలు ఉంటే వెంటనే మీ బ్రోకర్ దృష్టికి తీసుకెళ్ళండి.

చెల్లింపులు మరియు సెక్యూరిటిల బదిలీలు అన్నీ మీకు మరియు మీ బ్రోకర్‌కి మధ్య మాత్రమే ఉండాలే తప్ప ఎవరైనా మరొక తృతీయ పక్షం మధ్య లేకుండా చూడాలి.

NSE




ఆలోచించండి
అర్థంచేసుకోండి
పెట్టుబడిపెట్టండి

## ముఖ్యమైన లింకులు

మీకు దగ్గరగా ఉన్న బ్రోకర్‌ను తెలుసుకోండి–మీకు దగ్గరలో ఉన్న బ్రోకర్‌ని తెలుసుకునే సదుపాయం:

- ఆన్‌లైన్ చార్టులు– ధర కదలిక, పోల్చుకోదగిన చార్టులను తెలుసుకునేందుకు మీకు సహాయపడతాయి.
- స్పార్క్‌లైన్ మరియు మార్కెట్ మ్యాప్– స్టాక్‌ల లైవ్ ధరలు మరియు సెక్టార్‌ల వారీగా పనితీరు చూపిస్తాయి.
- సెమినార్‌లకు మరియు ఇ–న్యూస్‌లెటర్‌లకు రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు
- ఎఎస్‌బిఎ ఫారం– ఐపిఒకి ఆన్‌లైన్ దరఖాస్తు ఫారం
- ట్రేడ్ వెరిఫికేషన్, మొబైల్ మరియు ఇమెయిల్‌పై అలర్ట్‌లు
- మొబైల్ ట్రేడింగ్ అప్లికేషన్– కదలికపై ట్రేడ్
- ఫిర్యాదుల పరిష్కార విభాగం– పెట్టుబడిదారుల గ్రీవెన్స్‌లను మరియు ఫిర్యాదులను పరిష్కరించే యంత్రాంగం.

NSE







## తక్షణం డబ్బు సంపాదించాలనే వలలో పడకండి

తక్కువ సమయంలో అసాధారణ రీతిలో అధిక రాబడులు ఇప్పిస్తామంటూ చేసే వాగ్దానాలకు ఆకర్షిత ులవడం సులభం. తెలివైన పెట్టుబడిదారుగా మీరు ఆలోచన మరియు అప్రమత్తతతో వ్యవహరించవలసిన అవసరం ఉంటుంది.

నిర్హేతుకంగా అధిక రాబడులు అందిస్తామని చేసే వాగ్దానాల నుంచి రక్షణ కోసం ఇక్కడ కొన్ని సరళమైన విషయాలు ఇస్తున్నాము

- రహస్య సమాచారం ఆధారంగా కలిగే అవకాశాల్లో పెట్టుబడిపెడతామనే వాగ్దానం
- కొన్ని కంపెనీలు మరియు పెట్టుబడుల గురించి భయపడటం
- గ్యారంటీ ఇవ్వబడే అధిక రాబడులకు కొనుగోలు లేదా అమ్మకం నిర్ణయాల్లో మీ ప్రమేయం లేకపోవడం (మూడు నెలల్లో రెట్టింపు చేస్తామనడం)
- నష్టభయం లేదని, మూలధనం పూర్తిగా పరిరక్షించబడుతుందనే హామీ
- మీరు పేపర్లపై సంతకం చేసి, వెంటనే డబ్బు పొందడమేనని, ఇలాంటి అవకాశాలు జీవిత కాలంలో ఒకేసారి వస్తాయంటూ చేసే స్టేట్‌మెంట్లు
- ప్రతికూల మార్కెట్ పరిస్థితుల్లో కూడా సుస్థిరమైన రాబడులు వచ్చేలా చూస్తామంటూ చేసే అతిగా ఉండే ప్రకటనలు




## ఎన్ఎస్ఇ వెబ్‌సైట్

ఎన్ఎస్ఇ వెబ్‌సైట్‌లో మీరు సుఖంగా మార్కెట్‌లో మార్గదర్శనం కోసం మీకు సహాయపడే ముఖ్యమైన సమాచారం ఉంటుంది. దీనిలో ఈ కింది లాంటి ఉపయోగకరమైన సమాచారం ఉంటుంది:

కార్పొరేట్ ప్రకటనలు, ఆర్థిక ఫలితాలు, బోర్డు సమావేశాలు, కంపెనీ సంప్రదింపు వివరాలు, లైవ్ మార్కెట్‌లు, గ్రాఫ్‌లు, చారిత్రక డేటా మరియు సూచికలు.

లిస్టెడ్ కంపెనీలపై ప్రఖ్యాత రేటింగు ఏజెన్సీలచే చేయబడిన ఈక్విటీ పరిశోధన రిపోర్టు.

**అందించబడే ప్రొడక్ట్‌లు:** ఈక్విటీలు, మ్యూచువల్ ఫండ్, గోల్డ్ ఇటిఎఫ్, కరెన్సీ, డెట్ మరియు డెరివేటివ్స్

**పెట్టుబడిదారులకు సమాచారం:** ప్రచురణ మరియు పరిశోధన కార్యక్రమాలు, ఎక్స్‌ఛేంజ్ సెలవులు, సర్క్యులర్‌లు, రెగ్యులేషన్‌లు, ఎన్‌సిఎఫ్ఎం సర్టిఫికేషన్, ప్రచురణలు మరియు ఎన్ఎస్ఇ గ్రూపు కంపెనీలు.







## పవర్ ఆఫ్ అటార్నీ- ఇది మీకు ప్రయోజనం కల్పించేలా ఉండాలే తప్ప మిమ్మల్ని కట్టిపడేసేదిగా కాదు

- పవర్ ఆఫ్ అటార్నీ అనేది దానిలో ఉన్న నిర్దేశనల ప్రకారం మీ అకౌంట్‌ని ఆపరేట్ చేయడానికి మరొక వ్యక్తికి చట్టబద్ధ అధీకృతం ఇచ్చే లీగల్ డాక్యుమెంట్.
- సెబి లేదా ఎక్స్ఛేంజ్ పిఒఎని తప్పనిసరి చేయలేదు.
- ఒకవేళ మీ స్టాక్ బ్రోకర్ ద్వారా మీరు సౌకర్యవంతంగా మరియు ఇబ్బందులు లేకుండా లావాదేవీలు నిర్వహించేందుకు పిఒఎ ఇవ్వడాన్ని మీరు ఎంచుకుంటే, మీరు సెబి రిజిస్టర్డు స్టాక్ బ్రోకర్ పేరుతో మాత్రమే పిఒఎ ఇచ్చేలా నిర్ధారించుకోండి. ఉద్యోగులు, డీలర్లు, అసోసియేట్ సంస్థలు మొదలైనటువంటి మరొక వ్యక్తి పేరుతో పిఒఎ ఇవ్వకండి.
- పిఒఎని సాధారణంగా పరిమిత కాలానికి మాత్రమే ఇవ్వాలి. మీ బ్రోకర్ లేదా సభ్యుని చేతిలో ఎప్పుడూ ఖాళీగా వదిలేసిన వ్యవధికి ఇవ్వకూడదు.
- పిఒఎ ఉన్న వ్యక్తి దాన్ని ఎలా ఉపయోగిస్తున్నారనే విషయాన్ని సమీక్షించిన తరువాత దాన్ని పునరుద్ధరించే లేదా ఇతరత్రా ఏం చేయాలనే విషయం ఆలోచించాలి.

NSE




ఆలోచించండి
అర్థంచేసుకోండి
పెట్టుబడిపెట్టండి

## ఎన్ఎస్ఇ అందిస్తున్న సర్వీసులు మరియు ప్రొడక్ట్‌లు

నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ (ఎన్ఎస్ఇ) ఈ కింది వాటిని అందిస్తూ దేశవ్యాప్త ఎలక్ట్రానిక్ మార్కెట్‌ని నిర్వహిస్తోంది:

- డెట్ మార్కెట్
- కరెన్సీ ఫ్యూచర్స్ మరియు ఆప్షన్స్
- వడ్డీ రేటు ఫ్యూచర్స్
- ఇటిఎఫ్- బంగారం, ఈక్విటీ మరియు ద్రవ్యత్వం
- ఎన్‌సిఎఫ్ఎం- ఎన్ఎస్ఇ ఫైనాన్షియల్ సర్టిఫికేషన్ కోర్సు
- నిఫ్టీ 50, జూనియర్ నిఫ్టీ, సిఎన్ఎక్స్ 100 మరియు ఇండియా 19

నేడు, ఎన్ఎస్ఇ నెట్‌వర్క్ దేశంలోని 1500 ప్రాంతాలకు పైగా విస్తరించి, 2,30,000కి పైగా టెర్మినల్స్‌కి మద్దతు ఇస్తోంది.